## చిరుధాన్యాలను వాడడం ఎంతో ఉపయోగకరం

**కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా బలవర్థకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిరుధాన్యాలపై కూడా వారు అవగాహన చేసుకుని వాటిని తీనడం వలన పౌష్టికాహార పాళ్లు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో తయారయ్యే పౌష్టికాహార డిప్‌ప్లేను కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు హెప్సీబా, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, విజయ, మంజుల, మల్లీశ్వరి, ఆయాలు ఉన్నారు.

## వరికోతలు ముమ్మరం



**మనుబోలు, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలో రబీ పంట వరికోతలు ముమ్మరంగా మొదలయ్యాయి. ఈ ఏడాది మిచౌంగ్ తుఫాన్‌కు ముందు పండించిన షుగర్ లెస్, బీపీటీ, కేఎన్ఎం 1638 రకాలు పంటలు కోతలు మొదలయ్యాయి. ఇప్పటికే చెరుకుమూడి, మొద్దుమూడి, కొమ్మలపూడి, వీరంపల్లి, అక్కంపేట, మనుబోలు, మడమనూరులో అక్కడక్కడ వరికోతలు ఊపందుకున్నాయి. రైతులు సేద్యం ఈ ఏడాది ఒడిదుడుకులు లేకుండా వరి కోతలు ప్రారంభించారు. గురువారం ఆకాశం మబ్బులు కమ్మి రైతులను హడలెత్తించింది. చెదురుముదురు వర్షాలు వాతావరణ హెచ్చరికతో రైతుల్లో అలజడి మొదలైంది. ఈ నేపథ్యంలో వర్షం ఛాయలు తుస్సుమనడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. 15 వేల ఎకరాల్లో షుగర్ లెస్ పంట కోతలు మొదలయ్యాయి. వీటి ధర పుట్టి వారం క్రితం రూ.25వేలు పలుకగా ఒక్కసారి అధికంగా వరి పంటలు కోతకు రావడంతో గురువారం రూ.22వేలకు ధర పడిపోయింది. అలాగే కేఎన్ఎం రూ.1638, బీపీటీ సన్న రకాలు రూ.2306లు ధర పలుకుతున్నాయి. రబీ సాగులో ఈ సారి ముందు మిగిలి నార్లు పోసుకున్న వారు ఇప్పుడు వరి కోతలు కోస్తున్నారు. మిచౌంగ్ తుఫాన్‌లో దెబ్బతిన్న రైతులు ఇప్పుడు వెనుకబడ్డారు. సుమారు 20నుంచి 30 శాతం మరో నెలలోవరికోతలకు వస్తాయి. ఎకరాకు 3 నుంచి మూడున్నర పుట్లు దిగుబడి వచ్చిందని రైతులు చెప్పున్నారు. కల్లాల్లోనే మాసూళ్లు జరిగి దళారులు చకచక ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ముందు మిగిలి పండించిన రైతులకు గిట్టుబాటు ధర పలకడం ఈ సారి రబీ సేద్యం ఊతమిచ్చింది. మిచౌంగ్ తుఫాన్ వరి పంటలకు ఇంకా సమయం ఉందని ఏవో జకీర్ తెలిపారు. ఇంకా దీనికి ఒక నెల టైమ్ పడుతుందని, రైతులు గిట్టుబాటు ధర పట్ల సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.

## ఆరోగ్యానికి పోషక విలువలు కలిగిన ఆహారం అవసరం



**గండూరుపల్లి(రాపూరు), మార్చి21ప్రభాతవార్త :** మంచి ఆరోగ్యానికి మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తిసుకోవడం అవసరమని వేపినాపి సెక్టార్ఐసిడిఎస్ సూపర్ వైజర్ పి.సౌజన్య తెలిపారు. గురువారం పోషణ ఫక్వాడా కార్యక్రమంలో భాగంగా రాపూరుమండలంలోని గండూరుపల్లి అంగన్ వాడీ కేంద్రంలో పోషణ ఫక్వాడా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పోషక విలువలు కలిగిన ఆహారం, వాటి ప్రాముఖ్యతను చిన్నారుల తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు తెలియ చెప్పారు. ప్రతి ఒక్కరు అంగన్‌వడీ కేంద్రంలో పంపిణీ చేసే మంచి పోషక విలువలుకలిగిన ఆహారాన్ని తప్పక తీసుకోని మంచి ఆరోగ్య వంతులుగా వుండాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అంగన్‌వాడీ కార్యకర్త సుమతమ్మ తన సోంత నిధులతో పాదరక్షలను ఆందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుమతి, కవిత, అంకమ్మ, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతుల, బాలింతలు చిన్నారుల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## ప్రసన్న పరామర్శలు



**కోవూరు, మార్చి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఎంపీటీసీ సభ్యులు పి. శ్రీనివాసులురెడ్డి సతీమణి శ్రీలత ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను గురువారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని శ్రీనివాసులురెడ్డిని ఓదార్చారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఇనమడుగు సర్పంచ్ ప్రమీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, నెప్రుల్లా, జగన్నాథరావు, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకుంటాం



**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకుంటాం ప్రశాంతమ్మాని ఆ నియోజకవర్గానికి చెందిన కొత్తూరు హరిజనవాడ, సిరిసాసల వాసులు స్పష్టం చేశాడు. గురువారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ప్రశాంతిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా వారు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదిమంది మంచి కోరేవారు ప్రశాంతిరెడ్డని అలాంటి వారు గెలిస్తే పేదప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాషా, సుధాకర్, గుల్జర్, షబ్బీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఇంటూరి రాజేష్

**ఉలవపాడు, మార్చి21, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం రాజుపాలెం గ్రామంలో గురువారం సన్నేబోయిన చంద్రశేఖర్ దశదిన కర్మలో పాల్గొని ఇంటూరి రాజేష్ చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, రాజేష్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగనన్న కరెంటు పోయినపుడు చేయూత పథకం బటన్ నొక్కితే ఫలితమేంది




**కావలి మార్చి 21 ప్రభాతవార్త :** కరెంటు పోయినపుడు జగనన్న చేయూత పథకం బటన్ నొక్కితే ఫలితమేందని, ఏ ఒక్కరి ఖాతాలో డబ్బులు పడలేదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అద్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. గురువారం కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్టు క్లబ్బులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల అన్ని పథకాలకు బటన్ నొక్కడంతో పాటు దళిత గిరిజన, వెనుకబడిన వర్గాల మహిళలకు 45 సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వరకు ఉన్నవారికి 18వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి మూడు సంవత్సరాలు మాత్రమే ఇచ్చారు. ఆ మూడు సంవత్సరాలు కూడా దాదాపు 3/4వ వంతు శాతం బ్యాంకుల వారు జమచేసుకున్నారన్నారు. ఇప్పుడు బడుగు వర్గాల మహిళలకు చేయూత ఫథకానికి నొక్కిన బటన్ కరెంటు లేనపుడు నొక్కినట్లుందని ఎద్దేవా చేశారు. ఏ ఒక్కరికి కూడా చేయూత డబ్బులు పడలేదన్నారు. ఇంత మోసం చేయడం తగునా అని ప్రశ్నించారు. మన జిల్లాలో మూడలక్షల ఇరువైవేల మంది బడుగు వర్గాల మహిళలకు నోటిలో మట్టికొట్టారన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విద్యాదీవెన, వసతి దీవెన పథకాల డబ్బులు కూడా పడలేదన్నారు. ఇలా పడకపోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు సొంత డబ్బులు కట్టకుంటే పరీక్షలు యాజమాన్యం రాయనీయడం లేదన్నారు. ఏస్సీ, ఎస్టీ నిధులు కూడా హాస్టళ్లకు ఇవ్వకపోవడం వల్ల ప్రొఫెషనల్ కోర్సులు చదివేవారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గవర్నమెంట్ సీటు ఇచ్చినప్పటికి స్కాలర్‌షిప్పులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇళ్ల కుదువ పెట్టి ప్రయివేటు బ్యాంకుల వద్ద డబ్బులు తీసుకుని ఆ ఇళ్లకు తాళాలు వేయంచుకోవాల్సిన దుస్థితి వారికి ఏర్పడిందన్నారు. ఉత్తుత్తి బటన్‌లు కరెంటు లేనపుడు నొక్కవద్దని హితవు పలికారు. ఇప్పుడు నొక్కిన బటన్ చాలా మోసపూరితంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఎక్కడైనా అప్పు తెచ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్డావాసు, చలంచర్ల లక్ష్మయ్య, జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డిని కలిసిన ఇనమడుగు గ్రామస్థులు



**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం :** కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆమె నివాసంలో ఆ నియోజకవర్గ ఇనమడుగు గ్రామస్థులతో గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు కామాక్షమ్మ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందచేసి, మిమ్మల్ని గెలిపించుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## రాజకీయాలు చేస్తే జైలే




**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం :** గ్రామాల్లో వాలంటీర్లు రాజకీయాలు చేస్తే జైలు అవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ హెచ్చరించాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాతంగి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ మీటింగులకు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను, మీటింగులకు వెళ్ళేందుకు వాలంటీర్లను ఉప యోగించు కుంటు న్నారన్నాడు. ఇప్పటికే కోడ్‌తోపాటు ఎన్నికల కమిషనర్ జవహర్‌రెడ్డి ఎన్నికలకు వాలంటీర్లు దూరంగా ఉండాలని తెలియచేశాడన్నాడు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి బాధ్యతలు తీసుకున్నా వారు జైలుకి వెళ్ళవలసి వస్తుందన్నాడు. వాలంటీర్లు తాము పిలిచినప్పుడు రావాలంటున్నారని, అలా పిలిస్తే మీపై కేసులు పెడతామని చెప్పాలన్నాడు. సంక్షేమ పథకాలు రావు అని బెదిరించనా కూడా వారిపై కేసులు నమోదు చేస్తామన్నాడు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆ 10శాతం పనులను నారాయణే పూర్తి చేస్తాడు


**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** గత టీడీపీ హయాంలో నగరంలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటినీ తిరిగి నారాయణే పూర్తి చేస్తాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. గురువారం నగరంలోని 1వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో నారాయణ, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా నారాయణ సార్‌ని మేమే గెలిపించుకుంటామని చెపుతున్నారన్నారు. గతంలో ఇక్కడ రోడ్లే లేవని, నారాయణ హయాంలో ఎండ్ టు ఎండ్ రోడ్లని నారాయణ వేయించాడని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను నారాయణ వస్తేనే మిగిలిపోయిన ఆ పనులు చేస్తాడని, అందుకే తప్పనిసరిగా ఆయనని గెలిపించి తీరుతామని అంటూండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంచూరి జానకి, పొత్తూరి శైలజ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బుర్రాను కలిసిన మన్నేటికోట నాయకులు



**ఉలవపాడు, మార్చి 21, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను గురువారం కందుకూరు వైసీపీ పార్టీ కార్యాలయంలో ఉలవపాడు మండలం మన్నేటికోట వైసీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ విజయానికి తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని బుర్రా మధుసూదన్‌యాదవ్‌కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మన్నేటికోట నాయకులు, కార్యకర్తలను ఈ సందర్భంగా పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం, ఎంపీటీసీ యలమంద, గుత్తుల కోటేశ్వరరావు, గుత్తుల రామయ్య, గుత్తుల వెంకటేశ్వర్లు, బోసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లికి సోమిరెడ్డి..?



**మనుబోలు, మార్చి 21, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గానికి తెలుగుదేశం అభ్యర్థిగా సోమిరెడ్డి పేరే ఖరారయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరునే త్వరలో ప్రకటిస్తారని మండల టీడీపీ నాయకులు చెప్పున్నారు. ఎన్నికల ప్రచారంలో వైకాపా తోట పల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రచారం మొదలు పెట్టి మంచి ఊపుమీదన్నారు. ఈ ప్రయత్నంలో టీడీపీ నాయకులు కూడా ప్రచారం చేయాలని ఎదురు చూస్తున్నారు. టీడీపీ అభ్యర్థి ప్రకటన విషయంలో సబ్దుగా ఉండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకుల్లో కొంత వైరాగ్యం కనిపిస్తుంది. కాకాణిని ఎదుర్కొనే ధీటైనా అభ్యర్థి సోమిరెడ్డి అని ఆ పార్టీ నాయకులు గంటాపథంగా చెప్పున్నారు. ఇప్పటికే ముత్తుకూరు. పొదలకూరులో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తానే అభ్యర్థినని నాయకులు, ప్రజల సమక్షంలో ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. దేశం అధినేత చంద్రబాబునాయుడు నోటి గుండా సోమిరెడ్డి పేరు ప్రకటిస్తే నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులకు భరోసాగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు ఎదురు చూస్తున్నారు.

## భీమవరం హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన



**ఉలవపాడు, మార్చి 21, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం భీమవరం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 28వరకు వైజ్ఞానిక మాసోత్సవానికి అమలు చేస్తూ సైన్స్ పట్ల విద్యార్థుల్లో అవగాహన కలిగించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గణిత బోధనా సామాగ్రి ప్రద్శన ఏర్పాటు చేశారు. భౌతిక, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం అంశాలలో విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం నిర్వహించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మేడికొండ భాస్కర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మాలకొండ ప్రసాద్‌ల మార్గదర్శకత్వంలో 50కి పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. సీనియర్ విభాగంలో సీహెచ్, వెన్నెల శ్రీ, జూనియర్ విభాగంలో అభిరామ్‌లు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా సైన్స్ పాధ్యాయులు ప్రసాద్, భాస్కర్‌లు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధిలో మీ వంతు పాత్ర నిర్వహించాలని వారు విద్యార్థులను కోరారు. అనంతరం విజేతలైన విద్యార్థులను అభినందించిన బండి సుబ్బారావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులతో పాటు శ్రీధర్, హనోక్, మస్తాన్ వలి, హేమలత, చిట్టిబాబు, సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులు మాలకొండ ప్రసాద్, మేడికొండ భాస్కర్‌లకు, విద్యార్థులకు హెడ్ మాస్టర్ బండి సుబ్బారావు అభినందనలు తెలిపారు.

## అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటా

చేజర్ల మార్చి 21 ప్రభాతవార్త : చేజర్ల మండలం నూతక్క వారి కండ్రిక గ్రామానికి చెందిన ఆనం కుటుంబానికి నమ్మకమైన వ్యక్తి తెలుగుదేశం పార్టీనాయకులు మొప్పే పోలిరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనం మొప్పే వారి స్వగృహానికి వచ్చి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. రామనారాయణరెడ్డి ని చూడగానే పోలిరెడ్డి దుఃఖానికి గురైయ్యా రు. దీంతో ఆనం ఆయనను ఆధైర్యపడవద్ద నీకు నేను ఉన్నాను నీకుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుతు అండగా ఉంటనాని భరోసా ఇచ్చారు. అనంతరం గాలిపాళెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఒరుగుంట సుబ్బానాయుడు ఉత్తర క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యం నింపాలని కోరుతు పరామర్శించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీనాయకులు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, మోదేపల్లి నవకృష్ణ చౌదరి, చీర్ల వెంకటేశ్వ ర్లు, ఆది నారాయణరెడ్డి తదితరులున్నారు.

## ప్రపంచ క్షయవ్యాధి నియంత్రణా దినోత్సవం




**వింజమూరు, మార్చి21, ప్రభాతవార్త :** వింజమూరులో ని పాత హాస్పిటల్లో గురువారం ప్రపంచ క్షయవ్యాధి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి ఒకరినుండి ఒకరికి ఎలా వ్యాప్తిస్తుందో వివరించారు. వార ంరోజులపాటు దగ్గు, జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలో పరిక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ తర్వాత ప్రభుత్వమే ఉచితంగా మందులు అందించి రోగిని పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు, సలహాలు అందజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఒ గిరికుమారి, సూపర్‌వైజర్ షబ్బీర్, శివ, వెంకటరెడ్డి, ఝాన్సీ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు, బాలింతలకు వరం పోషణ్ పక్వాడా



**వింజమూరు, మార్చి21, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషణ్‌పక్వాడా గర్భిణీలకు, బాలింతలకు వరమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పద్మజాకుమారి పేర్కొన్నారు. గురువారం స్థానికి బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ్‌పక్వాడా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాల వలన కలిగే ప్రయోజనాలను తెలిపారు. నిరుపేద గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. బలవర్ధకమైన పోషక విలువలు కలిగిన రాగి, సజ్జ, గోధుమ, కొర్ర తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత దూరం కావడంతోపాటు గర్భవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.సుజాత, మహిళాపోలీస్ అశ్వనీ, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, దీక్ష, సంపదలక్ష్మి, పద్మ, రమణమ్మ, లీలావతి, వసుంధర , భాగ్యలక్ష్మి, సురేఖ, జయంతి, కామాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం టీడీపీదే

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో టీడీపీ గెలిచి, అధికారాన్ని చేజిక్కించుకోనుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. గురువారం నగరంలోని 39వ డివిజనులో రమాదేవి బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగూరు నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని స్థానికులను ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా టీడీపీకి మంచి స్పందన లభిస్తోందన్నారు. నారాయణ సార్ గెలిస్తేనే నగరాభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలే చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లాల లక్ష్మమ్మకు నివాళి



**వింజమూరు, మార్చి21, ప్రభాతవార్త :** వింజమూరు వైసిపి మండల మాజీ కన్వీనర్, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి మాతృమూర్తి పల్లాల లక్ష్మమ్మ ఉత్తర క్రియల సందర్భంగా మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి , ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి , ఆయన తనయుడు మేకపాటి అభినయరెడ్డిలు హాజరై పల్లాల లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, తాటిచెట్ల కాలేషా, జూపల్లి రాజారావ్, పల్లాల ప్రసాద్‌రెడ్డి, రేవనూరు శ్రీనివాసులురెడ్డి, చీమల హాజరత్‌రెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి ,దాదిబత్తిన అంకిరెడ్డి, దాదిబత్తిన వెంకట్ , వైసిపినాయకులు పాల్గొన్నారు.

